## ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# మహిళా సాధికారత





## ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# మహిళా సాధికారత

గౌ॥ ముఖ్యమంత్రి గారి ఫోన్ ఇన్ కార్యక్రమం

28-12-2003 సాయంత్రం 5-30 గం॥ నుంచి 7-00 గం॥ వరకు

రాష్ట్ర జనాభాలో సగం, పేదలలో అధిక సంఖ్యాకులు మహిళలే. మహిళలపై పూర్తిగా లేదా చాలా వరకు ఆధారపడే కుటుంబాల సంఖ్య పెరుగుతున్నది.

అందువల్ల పేదల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల రూపకల్పనలో, అమలులో మహిళలు భాగస్వాములుగా, లబ్ధిదారులుగా లేకుంటే తగిన ఫలితాలను సాధించలేము.

మహిళలు సంరక్షకులుగా మాత్రమేకాక ఆర్థికాభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నప్పటికి అనేక రంగాలలో అసమానతలకు గురవుతున్నారు. దానివల్ల వారి పురోగతికి ఆటంకం కలుగుతోంది. పేదరికాన్ని నిర్మూలించటానికి మహిళలకు సాధికారత కల్పించటమే మంచి మార్గమని ప్రపంచవ్యాప్తంగా రుజువయ్యింది.

ప్రభుత్వ శాఖల ద్వారా మహిళల ప్రత్యేక అవసరాలు తీరుతున్నప్పటికీ మహిళా సాధికారత కల్పించవలసిన అవసరం ఎంతైనా ఏర్పడింది.

రాష్ట్ర జనాభాలో 50% మహిళలే కనుక పేదరికాన్ని తగ్గించడంలోనూ, రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందడంలోనూ మహిళల పాత్ర కీలకమైనదని గుర్తించడం జరిగింది.

గ్రామీణ పేద మహిళలపై పేదరికపు భారం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఒక వైపు నిరక్షరాస్యత, మరొకవైపు వారి జీవితాలపై వారికి ఎలాంటి అదుపు లేకపోవడంతో సమాజంలో వారి వ్యక్తిత్వానికి, ఉనికికి గుర్తింపు లేకుండా పోతున్నది.

అయితే తమ జీవితాలను బాగుచేసుకోవాలనే తపన, దానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు వారిలో ఉన్నాయి. కానీ వ్యక్తిగత స్థాయిలో అది వారికి సాధ్యం కాదు. వారు సంఘటితమైనప్పుడే అది సాధ్యమవుతుంది. సంఘాలద్వారా వారు తమ జీవితాలపై ప్రభావాన్ని చూపే కార్యక్రమాలలో పూర్తిగా, నేరుగా పాల్గొనే అవకాశం ఏర్పడి, స్వంత నిర్ణయాలను తీసుకొనే సామర్థ్యం కలుగుతుంది.



అందుకే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఏర్పాటు, వాటిని పటిష్టం చేయడం ద్వారా కావలసిన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను అందించి అభివృద్ధికి దారితీసే అన్ని రంగాలలో వారి భాగస్వామ్యాన్ని సాధించాలని సంకల్పించింది.

వివిధ ప్రభుత్వ శాఖలు మహిళల అవసరాలకు స్పందించే విధంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది.

**అందుకొరకు ప్రభుత్వం రూపొంచిన వ్యూహం.**

- మహిళలను సంఘాలుగా ఏర్పరచి వారి సమస్యలను ప్రకటించుకోవడానికి, వారి అభిప్రాయాలు వెల్లడించడానికి తగిన వేదికలను రూపొందించడం.
- ఇంటా బయటా వారి జీవితాలపై ప్రభావాన్ని చూపించే నిర్ణయాలలో వారి అదుపు



పెరిగే విధంగా సాధికారత కల్పించటం.

- అట్టడుగు స్థాయినుంచి అంతర్జాతీయ స్థాయివరకు ఉన్న అభివృద్ధి ఎజండాలో మహిళల కోర్కెలు, అవసరాలు, అభిప్రాయాలు, నాయకత్వం, నైపుణ్యాలు వెల్లడయ్యేవిధంగా మహిళలను ప్రోత్సహించడం.
- అన్ని ప్రభుత్వ శాఖలు మహిళల అవసరాలను తీరుస్తూ, మహిళల భాగస్వామ్యంతో పనిచేయటం.

ఈ వ్యూహం పటిష్టంగా అమలు జరుగుతున్నది.

## ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారులుగా మహిళలకు పెద్దపీట :

- భూములు, ఇళ్ల స్థలాల పంపిణీ, చౌకదుకాణాల కేటాయింపు మహిళల పేరున ప్రభుత్వం ఇస్తున్నది.
- స్థానిక సంస్థలలో స్త్రీల భాగస్వామ్యాన్ని పెంచటానికి 331/3% రిజర్వేషన్ అమలు చేయడమైంది.
- ప్రభుత్వ రంగ సంస్థల, ప్రభుత్వ ఉద్యోగాలలో, ఆర్థిక వికాస కార్యక్రమాలలో మహిళలకు 331/3% కేటాయింపు చేయడమైంది.
- అన్ని ప్రభుత్వ విభాగాలలో 1/3% బడ్జెట్‌ని మహిళాభివృద్ధికి వినియోగించడం జరుగుతున్నది.
- ఉన్నత విద్య, సాంకేతిక విద్యారంగాలలో మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించటానికి 331/3% రిజర్వేషన్ కల్పించడమైంది.

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ :



- రాష్ట్ర జనాభాలో 50 శాతం మంది మహిళలే. విజన్ 2020 లక్ష్యాలను సాధించడంలో ఈ మహిళలకు సాధికారత కల్పించడంలో మహిళా, శిశుసంక్షేమ శాఖ కీలక పాత్ర వహిస్తున్నది.
- రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు ప్రేరకులుగా, భాగస్వాములుగా, లబ్ధిదారులుగా ఉండే విధంగా ప్రధానమైన విధానాలను, కార్యక్రమాలను ప్రవేశపెట్టడైమంది.

## మదర్స్ కమిటీలు :



- ఐ.సి.డి.ఎస్ అమలులో భాగస్వామ్యం కొరకు మదర్స్ కమిటీలను ఏర్పాటు చేయడమైంది. ఈ మదర్స్ కమిటీలు ఐ.సి.డి.ఎస్ పర్యవేక్షణలో పనిచేస్తాయి. దాదాపు 54,007 మదర్స్ కమిటీలు పనిచేస్తున్నాయి.

**ఈ కమిటీల పాత్ర, బాధ్యతలు :**

- అంగన్‌వాడీ కార్యకర్తలను ఎంపిక చేయడం.
- అంగన్‌వాడీ కేంద్రాలకు, హాండ్ పంపులకు స్థలాలను గుర్తించడం, కట్టించే బాధ్యత.



- పోషకాహార తయారీలో, వడ్డించడంలో సహాయం.
- కిశోర బాలికలను చైతన్యవంతులుగా తయారు చేయడం.

మదర్స్ కమిటీ అధ్యక్షులు, అంగన్‌వాడీ కార్యకర్తలిద్దరి పేరిట జాయింట్ అకౌంట్‌లు ఏర్పరచడం.

## అంగన్‌వాడీ కేంద్రాలు :

- గత 8 సంవత్సరాలలో ఐ.సి.డి.ఎస్ పరిధిని బాగా పెంచడమైంది. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అంగన్‌వాడీలు పనిచేస్తున్నాయి.
- ఇప్పుడు రాష్ట్రంలో 54,007 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, అంతే మంది సహాయకులు పనిచేస్తున్నారు. ప్రతి వర్కర్‌కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. చాలా మందికి, రిఫ్రెషర్ ట్రైనింగ్ కూడా ఇవ్వడమైంది.
- అంగన్‌వాడీ కార్యకర్తల ఆనరోరియం రూ. 500 నుండి రూ. 1,060 లకు పెంచడమైంది. అలాగే హెల్పర్ల ఆనరోరియం రూ. 250 రూపాయలు నుండి రూ. 500 రూపాయలకు పెంచడమైంది.

## బాలికా సంరక్షణ పథకం :



- రాష్ట్రంలోని ఆడపిల్లలకి అత్యంత విలువైన చక్కటి బహుమతి బాలికా సంరక్షణ పథకం. ఆడ పిల్లలపై వివక్షతను రూపుమాపేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం దేశంలోనే మొట్టమొదటిదిగా చెప్పుకోవచ్చు.

- ఈ పథకం 1996 నుండి అమలు చేయబడుతోంది. అర్హులైన ఆడపిల్లల పేరుపై రూ. 5,000 డిపాజిట్ చేసి దీనిపై వచ్చిన వడ్డీని ఈ బాలికల విద్యావసరాలకు, లేక పెళ్లి కొరకు వాడడం.


- ఇప్పటివరకూ 3.65 లక్షల బాలికల పేరుపై బ్యాంకులలో అకౌంట్ ప్రారంభించడమైంది. ఇద్దరు ఆడపిల్లలున్న కుటుంబాలలోని అర్హులైన పిల్లలందరికీ ఈ పథకం మార్చి 2004 లోపు అందేలా ఏర్పాట్లు చేయడమైంది.

## మహిళా ప్రాంగణాలు :

- ఆర్థిక భాగస్వామ్యంలో మహిళలు, ఆడపిల్లలకు నైపుణ్యాలను అందించి సాధికారత కల్పించటానికి 23 జిల్లాల్లో 23 మహిళా ప్రాంగణాలు పనిచేస్తున్నాయి.


- వివిధ పథకాల ద్వారా ఇప్పటివరకూ 1.90 లక్షల మంది మహిళలు వృత్తి పరమైన శిక్షణ పొందారు.

- వ్యవసాయం, దానికి సంబంధించిన వృత్తులలో 12 జిల్లాలలోని 13,800 మంది మహిళలు శిక్షణ పొందారు.


రాష్ట్రంలో బాలికా సంరక్షణ పథకం

| | 1989 | 1994 | 2003 |
|---|---|---|---|
| బాలికా సంరక్షణ ప్రాజెక్టులు | 141 | 192 | 351 |
| అంగన్‌వాడీ కేంద్రాలు | 19887 | 27587 | 54007 |
| బాలికలు | 12,32,994 | 17,10,394 | 67,23,320 |
| మహిళలు | 3,18,192 | 4,41,392 | 19,00,083 |






## కిశోర బాలికల పథకం :

- రాష్ట్రంలో 11-17 సంవత్సరాల మధ్య వయస్సులైన 26 లక్షల మంది ఆడపిల్లలకు రక్తహీనతకు సంబంధించిన పరీక్షలు జరిపి, అవసరమైన వారందరికీ ఐరన్, ఫోలిక్ ఆసిడ్ ఔషధాలను అందించడమైంది.

- మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలలో ఇటువంటి ఆడపిల్లల పోషకాహార స్థాయిని పెంచటానికి 6 కిలోల వంతున బియ్యాన్ని సరఫరా చేయడమైంది.

- 2003 సంవత్సరాన్ని కిశోర బాలికల సంవత్సరంగా ప్రకటించి వారికి సాధికారత కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు అవగాహన శిబిరాలు వంటి ఎన్నో పథకాలు ఏర్పాటు చేయడమైంది.

## మహిళలపై దౌర్జన్యాల నిరోధం :

- మహిళలకు రాజ్యాంగపరంగా చట్టపరంగా ఉన్న రక్షణలు అన్నిటికీ సంబంధించిన విషయాలను పర్యవేక్షించి, ప్రస్తుత చట్టాలను సమీక్షించడానికి రాష్ట్ర మహిళా కమిషన్ ఏర్పాటయింది.
- మహిళలను, పిల్లలను వ్యభిచార వృత్తిలోకి దింపడాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర విధానాన్ని ప్రవేశ పెట్టింది.
- దౌర్జన్యాలకు గురైన మహిళలకు పరిహారాన్ని అందించడానికి రూ. 50 లక్షలతో పునరావాస నిధిని ఏర్పాటు చేసింది.
- విద్యార్థినులకు ఉచిత వసతి, భోజన, విద్య సౌకర్యాలు కల్పించడానికి 81 చిల్డ్రన్ హోమ్స్, 6 కాలేజియేట్ హోమ్స్ ఏర్పాటయ్యాయి.
- అనాథ మహిళలకు, ఉద్యోగినులకు, వృద్ధమహిళలకు వసతి, శిక్షణ అందించడానికి 30 కేంద్రాలు ఏర్పాటయ్యాయి.
- స్వల్ప వ్యవధి నివాసానికి, వృద్ధ మహిళలకోసం అలాగే డే కేర్ సెంటర్లు, సంచార వైద్య సౌకర్యాలు వంటి అదనపు సౌకర్యాలను నెలకొల్పి నిర్వహించడంలో స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. భారత ప్రభుత్వ గ్రాంటులతో 215 స్వచ్ఛంద సంస్థలు ఈ రంగాలలో పనిచేస్తున్నాయి.
- రాష్ట్రంలోని వనరులను మరింత అందుబాటులోనికి తెచ్చుకునే విధంగా మహిళలకు స్వావలంబన, సాధికారత పెంపొందించడానికి ప్రభుత్వం 'స్వయం సిద్ధ' అనే సమగ్ర పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ఎంపిక చేసిన 38 బ్లాకులలో 3,800 గ్రూపులకు



అమలు జరుగుతోంది. ఈ గ్రూపులు గ్రామ స్థాయిలో ఆర్థిక, సామాజిక, తదితర కార్యకలాపాలను చేపడతాయి. ఈ గ్రూపులు రూ. 50.12 లక్షలు పొదుపు చేశాయి. 2003-04 సంవత్సరంలో ఈ గ్రూపులను మరింత చైతన్యవంతం చేసి శిక్షణలు అందించడానికి రూ. 607.24 లక్షలు ఖర్చు చేయాలని ప్రతిపాదించడమైనది.

**కుటుంబ సంక్షేమ పథకాలు**

- వితంతువులకు పింఛన్ పథకం కింద రూ. 1.27 లక్షలు, పేద వితంతువులకు పింఛన్‌గా ఇవ్వడమైనది.
- కుటుంబ సంక్షేమ పథకం కింద సంపాదిస్తున్న వ్యక్తి మరణించినప్పుడు వారి కుటుంబాలకి ఒక్కొక్కరికి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతున్నది.

## మహిళా సాధికారత - డ్వాక్రా - వెలుగు



- 2020 సంవత్సరం నాటికి మన రాష్ట్రంలో ప్రతి కుటుంబం కనీస అవసరాలైన ఆహారభద్రత, విద్య, ఆరోగ్యం, వసతి, ఇతర సదుపాయాలు తప్పనిసరిగా కలిగివుండాలన్నది స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం.
- మన రాష్ట్రం గత 8 సంవత్సరాలుగా మహిళా సాధికారత లక్ష్యంతో ఎన్నో విజయాలను

సాధించి ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకంగా నిలిచింది. రాష్ట్రంలో మహిళల అక్షరాస్యత 1991లో 32.72% కాగా 2001 నాటికి 51.17% కి పెరిగింది. అదే విధంగా 1991లో మహిళలలో తక్కువ అక్షరాస్యత ఉన్న మండలాలు 448 కాగా అవి 2001 నాటికి 14 మాత్రమే; ఇది గణనీయమైన ప్రగతి.

- వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో ఎంతో గణనీయమైన మార్పును డ్వాక్రా మహిళలు పొందగలిగారు.

- మహిళా సాధికారత ద్వారా అభివృద్ధిని సాధించే క్రమంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల సమన్వయంతో కృషి జరుగుతోంది. దీని ఫలితంగా ప్రభుత్వ శాఖల దృక్పథంలో మార్పు వచ్చి ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా వారు అమలు జరిపే కార్యక్రమాలలో పారదర్శకత, నిర్వహణా సామర్థ్యం పెరిగాయి. తద్వారా ఆ పథకాల ఫలితాలు నేరుగా మహిళలకు అందుతున్నాయి.



- సామాజిక రుగ్మతలను పారద్రోలడంలోను, గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావటంలోను, బ్యాంకుల ద్వారా సులభంగా ఋణాలను పొందడంలోను, వస్తువులను తయారు చేయడం, వాటిని మార్కెట్ చేయడంలోనూ ఈ రోజు మహిళలు ఎంతో ముందున్నారు.

- రాష్ట్రంలో 65.40 లక్షల మహిళలతో 4.75 స్వయం సహాయక సంఘాలు ఏర్పడ్డాయి. ఈ సంఘాలలో 80% మంది బలహీన వర్గాలవారే.



- ఈ సంఘాల మొత్తం నిధి రూ. 162.95 కోట్లు. దీనితో వీరి పొదుపు రూ. 904.42 కోట్లు కాగా ప్రభుత్వ సహాయం రూ. 720.53 కోట్లు.

- ఈ ఏడాది మార్చి చివరినాటికి ఈ డ్వాక్రా నిధులు రూ. 2,000 కోట్లకు చేరుకుంటాయి.

- 1998-1999 నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు సహాయం చేయడానికి రివాల్వింగ్ ఫండ్ రూపంలో ప్రత్యేక వార్షిక బడ్జెట్‌ను కేటాయించడమయినది.
    - సహాయం పొందిన సంఘాలు 2.21 లక్షలు
    - అందించిన సహాయం రూ. 208 కోట్లు

**మహిళా స్వయం సహాయక సంఘాల వివరములు**

| | |
|---|---|
| మొత్తం గ్రూపులు | 4, 75, 646 |
| గ్రూపులలోని మహిళల సంఖ్య | 65.40 లక్షలు |
| పొదుపు (రూ. కోట్లలో) | 904.42 |
| ప్రభుత్వ సహాయము (రూ.కోట్లలో) | 720.53 |
| మొత్తం కార్పస్ (రూ. కోట్లలో) | 1624.95 |
| బ్యాంకు లింకేజీ కింద సహాయము (రూ. కోట్లలో) | 1716.81 |
| గ్రూపుల సరాసరి పొదుపు (రూ.) | 19, 015 |

## స్వయం సహాయ బృందాల వర్గీకరణ

| | | |
|---|---|---|
| మొత్తం గ్రూపులు | 4,75,646 | |
| ఎ. కేటగిరీ (75% రేటింగ్ మించినవి) | 2,52,093 | 53% |
| బి. కేటగిరీ (50% నుంచి 75% రేటింగ్ కలవి) | 1,23,666 | 26% |
| సి. కేటగిరీ (50% రేటింగ్ కంటే తక్కువ) | 66,591 | 14% |
| డి. కేటగిరి (విఫలమైనవి) | 33,296 | 7% |

## స్వయం సహాయ బృందాల సామాజిక నేపథ్యం

| | | |
|---|---|---|
| మొత్తం సభ్యుల సంఖ్య | 65,41,105 | |
| షెడ్యూలు కులాలు | 21,80,150 | 33.33% |
| షెడ్యూలు తెగలు | 9,93,593 | 15.19% |
| వెనుకబడిన తరగతులు | 27,48,074 | 41.99% |
| ఇతర కులాలు | 6,18,788 | 9.46% |



## మహిళా స్వయం సహాయక సంఘాలు (1995 - 96 నుంచి)

| సంవత్సరము | సంఘాలు | కార్పస్ (రూ.కోట్లలో) |
|---|---|---|
| 1995-96 | 40,514 | 90.00 |
| 1996-97 | 73,678 | 122.00 |
| 1997-98 | 85,415 | 240.00 |
| 1998-99 | 99,243 | 310.00 |
| 1999-2000 | 2,00,110 | 520.00 |
| 2000-01 | 3,10,000 | 808.00 |
| 2001-02 | 4,23,366 | 1201.94 |
| 2002-03 | 4,51,248 | 1432.18 |
| 2003-04 (డిసెంబర్ వరకు) | 4,75,646 | 1624.95 |

## దేశ రాష్ట్ర స్థాయిలో గ్రూపుల - బ్యాంకుల లింకేజి (2002-03 వరకు)

| అంశం | ఇండియా | ఆంధ్రప్రదేశ్ |
|---|---|---|
| బ్యాంకుల ద్వారా సహాయం పొందిన గ్రూపుల సంఖ్య | 7,17,360 | 3,68,000 |
| మొత్తం బ్యాంకు రుణం | 2,438 కోట్లు | 1,095 కోట్లు |
| సరాసరి గ్రూపులోను | 28,560 కోట్లు | 28,894 కోట్లు |
| గత సంవత్సరముపై క్రెడిట్ ఫ్లోలో పెరుగుదల | 87 శాతం | 182 శాతం |

## స్టేట్ రివాల్వింగ్ ఫండ్ కింద 1998-99 నుండి డిసెంబర్ 2003 వరకు అందిన సహాయం

| క్రమ సంఖ్య | సంవత్సరం | విడుదలయిన మొత్తం (కోట్లలో) | ఖర్చుపెట్టిన మొత్తం (కోట్లలో) | సహాయం పొందిన గ్రూపుల సంఖ్య |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | 1998-1999 | 19.00 | 5.52 | 5719 |
| 2. | 1999-2000 | 11.00 | 15.14 | 18656 |
| 3. | 2000-2001 | 44.00 | 52.08 | 63808 |
| 4. | 2001-2002 | 44.00 | 41.93 | 48731 |
| 5. | 2002-2003 | 40.00 | 39.67 | 39668 |
| 6. | 2003-2004 (డిసెంబరు వరకు) | 50.00 | 41.93 | 44597 |
| | **మొత్తం** | **208.00** | **196.27** | **221179** |

స్వర్ణ జయంతి గ్రామ రోజ్‌గార్ యోజన పథకం కింద గత నాలుగేళ్లలో 1.58 లక్షల గ్రూపులకు రూ. 430 కోట్లు సహాయం అందింది.

నాలుగు లక్షల డ్వాక్రా గ్రూపులకు తగ్గించిన వడ్డీరేట్లతో బ్యాంకులు రూ. 1716.81 కోట్లు ఋణంగా ఇచ్చాయి. ఈ ఋణాలపై తిరిగి చెల్లింపు శాతము 95% పైనే ఉన్నది.



## గ్రూపులు - బ్యాంక్ లింకేజి కింద 1998-99 నుండి 2003-04 డిసెంబర్ వరకు (రిపీట్ లింకేజిని కలుపుకొని) అందిన సహాయం

| క్రమ సంఖ్య | సంవత్సరం | సహాయం పొందిన గ్రూపులు | అందించిన సహాయము (రూ. లక్షలలో) |
|---|---|---|---|
| 1. | 1998-1999 | 12270 | 41.90 |
| 2. | 1999-2000 | 43568 | 88.63 |
| 3. | 2000-2001 | 103606 | 173.38 |
| 4. | 2001-2002 | 117352 | 261.95 |
| 5. | 2002-2003 | 165093 | 476.76 |
| 6. | 2003-2004 | | |
| | టార్గెట్ | 230000 | 1000.00 |
| | (2003 డిసెంబర్ వరకు సాధించినది) | 160896 | 674.19 |
| | **మొత్తం** | **6,02,785** | **1716.81** |

## దేశ రాష్ట్ర స్థాయిలలో గ్రూపుల - బ్యాంకుల లింకేజి (2002-03 వరకు)

| అంశము | ఇండియా | ఆంధ్రప్రదేశ్ |
|---|---|---|
| బ్యాంకుల ద్వారా సహాయం పొందిన గ్రూపుల సంఖ్య | 7,17,360 | 3,68,000 |
| మొత్తం బ్యాంకు లోను | రూ. 2,438 కోట్లు | రూ. 1,095 కోట్లు |
| సరాసరి గ్రూపులోను | రూ. 28,560 | రూ. 28,894 |
| గత సంవత్సరముపై క్రెడిట్ ఫ్లోలో పెరుగదల | 87% | 182% |

బ్యాంకు ఋణాలను పొందే సందర్భంలో డ్వాక్రా గ్రూపులకు స్టాంప్ డ్యూటీని పూర్తిగా మినహాయించడమైనది.

డ్వాక్రా సంఘాలు పేద మహిళల పురోగతిలో ఘన విజయాలను సాధించాయి. డ్వాక్రా సంఘాలు మరింత విస్తరింపచేయవలసిన అవసరం ఉంది. ఇప్పటివరకూ సంఘాలలో లేని పేద మహిళలను సంఘాలుగా రూపొందించి వారి శక్తి సామర్థ్యాలను మరింత పెంపొందించవలసిన అవసరం ఉంది. వారికి సహకరించే కార్యకర్తలు కూడా అవసరం. సంఘ సభ్యులకు, కార్యకర్తలకు అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలు, వనరులు, పెట్టుబడులు అందించవలసిన అవసరాన్ని గుర్తించడమైనది. ఈ క్రమంలో పేదల సంఘాలను సుస్థిరం చేయడానికి వాటిని గ్రామ, మండల, జిల్లా సమాఖ్యలుగా రూపొందించడం ద్వారా స్వావలంబన, పేదలకు దీర్ఘకాలికమైన విశ్వసనీయమైన సహాయాన్ని అందించవలసి ఉంది. వీటన్నింటినీ పేదలకు అందించడానికే 'వెలుగు' ఆవిర్భవించింది.

పేద కుటుంబాలలో సుస్థిరమైన ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించాలంటే మహిళలకు



తగిన ప్రోత్సాహం, నైపుణ్యం కల్పించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంచాలనేది 'వెలుగు' సిద్ధాంతం.

వెలుగు పథకం ప్రపంచ బ్యాంకు నిధులను పొందిన అతి పెద్ద పేదరిక నిర్మూలనా పథకం.



పేదలను గుర్తించడంలో భాగస్వామ్య పద్ధతిని విస్తృతంగా వాడిన పథకం వెలుగు. పేదలు తమ పురోగతిని తామే సాధించుకునే పథకం ఇది. ఈ పథకంలో ప్రతిదశలోనూ పేదలు పాల్గొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేసుకోవడానికి అవకాశం వుంది.

ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో అమలవుతున్న పేదరిక నిర్మూలనా పథకాలను, మహిళా సాధికారత కార్యక్రమాలను అధ్యయనం చేసిన తరువాత భారతదేశంలో అమలు చేస్తున్న అతి పెద్ద పేదరిక నిర్మూలనా కార్యక్రమమే 'వెలుగు'.

పేద మహిళలతో సంఘాలు ఏర్పాటు చేయడం, ప్రస్తుతం వారి స్థితిని, వారి అశక్తత, అభద్రతల కారణాలను విశ్లేషించి వాటిని అధిగమించే సామర్థ్యాన్ని పెంపొందించుకొని తగిన అవకాశాలను కల్పించడం తద్వారా వారి జీవితంలో ప్రగతి సాధించడమే 'వెలుగు' ప్రధానధ్యేయం.

ఈ ధ్యేయంతో రాష్ట్రంలోని 6 జిల్లాలలో మొదటిసారిగా వెలుగు ఫేజ్-1 (డి.పి.ఐ.పి), తరువాత మిగిలిన 16 జిల్లాలలో వెలుగు ఫేజ్-2 (ఆర్.పి.ఆర్.పి) అమలు జరుగుతున్నాయి.

పేదలకు తగిన సహకారం అందిస్తే వారే పేదరికాన్ని నిర్మూలించగలరు అనే సిద్ధాంతంతో వెలుగు ముందుకు సాగుతున్నది.

పేదలు సంఘాలను స్థాపించుకొని పటిష్టం చేసుకోవడం ద్వారా వారి అవసరాలను గుర్తించి, అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను రూపొందించి, అమలు చేయడం లాంటి వినూత్న విధానం 'వెలుగు' ద్వారా సాధ్యమయింది.

## వెలుగు ద్వారా సాధించబోయే ప్రగతి

- ఈ వెలుగు పథకం 22 జిల్లాలలోని వెనుకబడిన అన్ని మండలాలలో అనగా 864 మండలాలలో అమలవుతున్నది. రాష్ట్రంలోని అన్ని మత్స్యకార గ్రామాలలో కూడా ఈ పథకం అమలు జరుగుతున్నది



- రాష్ట్రంలో 2008 సంవత్సరంలోపుగా 31 లక్షల పేద కుటుంబాల ప్రత్యేకించి నిరుపేద కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికోసం రూ. 2079 కోట్లతో ప్రణాళికలు అమలవుతున్నాయి.

- 5 లక్షల డ్వాక్రా సంఘాలను, 30 వేల గ్రామ ఐక్య సంఘాలను, 864 మండల సమాఖ్యలను, 22 జిల్లా సమాఖ్యలను ఏర్పాటు చేసి పటిష్టపరచి స్వయం సమృద్ధి - సుస్థిరత పొందగలిగితే ప్రజా సంస్థలుగా నిర్మించటం వెలుగు గమ్యం. తద్వారా వారి శక్తి సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంపొందించుకొని అనేక కార్యక్రమాలు చేపట్టి పేదరిక నిర్మూలన వైపు కొనసాగుతారు.

- వీరికి శిక్షణ పొందిన కమ్యూనిటీ ఆక్టివిస్టులు, బుక్ కీపర్లు, పారా ప్రొఫెసర్లు వంటి 1.50 లక్షల మంది కార్యకర్తలు వివిధ రంగాలలో సహాయ సహకారాలు అందించవలసి ఉండగా ఇప్పటికే 55,000 మంది పనిచేస్తున్నారు.

- ప్రతి మండలంలో ముగ్గురు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ల వంతున 2600 మంది, ప్రతి మూడు



మండలాలకి ఒక అసిస్టెంట్ మేనేజర్, జిల్లా స్థాయిలో పదిమంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు సహాయం అందిస్తున్నారు.

- 3.5 లక్షల బాలకార్మికులకు విద్యావకాశాలు కల్పించటం లక్ష్యం. 50,000ల మంది పేద బాలికల కోసం రాష్ట్రంలో 88 గురుకుల పాఠశాలలను స్థాపించడం వెలుగు లక్ష్యం.

- సంఘాలలో లేని పేద మహిళలతో 1.5 లక్షల కొత్త సంఘాలు ఏర్పాటు అయ్యాయి. ఇప్పటి వరకూ 17,400 గ్రామ సంఘాలు, 513 మండల సమాఖ్యలు ఏర్పడ్డాయి. అన్ని డ్వాక్రా సంఘాలకు, సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతోంది.

- వారికి వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వడానికి మండల స్థాయిలో 864 మండల వెలుగు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పడ్డాయి. ఈ సెంటర్లలో అవసరమైన ఆడియో, విజువల్ పరికరాలన్నీ ఉంటాయి.

- జిల్లా స్థాయిలో శిక్షణ కొరకు ప్రతి జిల్లాలో శిక్షణ, సాంకేతిక అభివృద్ధి కేంద్రాలు (టి.డి.డి.సి.) పని చేస్తున్నాయి.

## సామాజిక పెట్టుబడి నిధి - సి.ఐ.ఎఫ్

- ఈ సంవత్సరం 6.60 లక్షల కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించడానికి రూ. 660 కోట్లు ఖర్చు పెట్టాలన్నది లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3.51 లక్షల కుటుంబాల అభివృద్ధికి రూ. 228 కోట్లు వ్యవమయింది.

- ప్రభుత్వం పేదల, ప్రజా సంస్థలకు నిధులను గ్రాంటుగా ఇస్తుంది. దానిని వారు తమ సభ్యులకు ఋణంగా ఇవ్వడం ఈ పథకం ప్రత్యేకత.

- ఈ సంవత్సరంలో బ్యాంకుల ద్వారా డ్వాక్రా సంఘాలకు రూ. 1000 కోట్లు ఋణాలు అందించాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకూ 2.15 లక్షల సంఘాలకు రూ. 602 కోట్లు అందాయి.

## జీవనోపాధుల పెంపుదల



- పేదల ఆదాయాన్ని పెంచడం, వ్యయాన్ని తగ్గించడం, పనిదినాలను, ఉపాధులను పెంచటం, ఎదురయ్యే ఆటుపోట్లను అభద్రతను తగ్గించే ఉద్దేశ్యంతో వెలుగు పనిచేస్తుంది. ప్రతి గ్రామంలోనూ జీవనోపాధుల మెరుగుదలకు ప్రణాళికలు రూపొందించుకొని పనిచేస్తున్నది.
- ప్రస్తుతం ఉన్న జీవనోపాధులను మరింత మెరుగుపరచడం, కొత్త జీవనోపాధులను అన్వేషించడంలో భాగంగా పేదలు తమంతట తాము ఎన్నుకొన్న జీవనోపాధుల పథకాలకు సాంకేతిక, ఆర్థిక, మార్కెట్ పరంగా సహాయం అందుతున్నది.
- వస్తువుల ఉత్పత్తి దశనుంచి మార్కెటింగ్ దాకా ఉన్న లోటుపాటులను వివిధ పద్ధతులలో పూరించడం ద్వారా వారి ఖర్చులను తగ్గించే ప్రయత్నాలు అమలవుతున్నాయి.

## మార్కెటింగ్ సహకారం

- మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం, గిట్టుబాటు ధరలు పొందేటట్లు చేయడం, స్టోరేజి సదుపాయాలను కల్పించడం జరుగుతున్నది.
- కందిపప్పు, సోయ, వేరుశనగ, జీడిపప్పు, మొక్కజొన్న, వేప వంటి ఉత్పత్తులకు ఇలాంటి సౌకర్యాలను కల్పించటం వల్ల ఇప్పటివరకూ 28,000ల కుటుంబాలకు రూ. 1000 - 3000 వంతున అదనపు ఆదాయం లభించింది.
- ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లాలో 12,000 ల క్వింటాళ్ళ సోయా చిక్కుడు సేకరణతో రూ. 1.5 కోట్ల వ్యాపారం జరిగింది. దీని వలన 4200 ల కుటుంబాలకు రూ. 1500-2000 వంతున అదనపు ఆదాయం లభించింది. అలాగే 10,000ల గిరిజన కుటుంబాలు లక్క ఎగుమతి ద్వారా రూ. 3000-4000ల వంతున అదనపు ఆదాయం పొందారు.



- ఆదిలాబాద్ జిల్లాలో లక్క ఎగుమతుల ద్వారా 10,000ల గిరిజన కుటుంబాలు 3,000 - 4,000ల వంతున అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు.
- విజయనగరం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని మహిళా సంఘాలు 11 వేల క్వింటాళ్ళ కందులను కొనుగోలు చేసి రూ. 1.52 కోట్ల వ్యాపారం చేయటం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ. 1,500 - 1,700 వరకు అదనపు ఆదాయం లభించింది. ఇప్పటివరకు 8 వేల కుటుంబాలకు ఈ ప్రయోజనం కలిగింది.
- చిత్తూరు జిల్లాలో రూ. 60 లక్షల విలువైన 25 రకాల ఔషధ మొక్కల సేకరణ ద్వారా 7,100 పేద కుటుంబాలకు లాభం కలిగింది. ఈ ఔషద ఉత్పత్తులను డాబర్, బైద్యనాద్, హిమాలయా డ్రగ్స్ వంటి ఔషధ సంస్థలకు నేరుగా అమ్మడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని గిరిజన ప్రాంతాలలో రూ. 47.87 లక్షల విలువైన శతావరి, కొండకందులు, నేలవేము వంటి వాటి సేకరణ ద్వారా 2,500 కుటుంబాలకు అదనపు ఆదాయం లభించింది.
- పేదలకు అదనపు ఆదాయాన్ని కల్పించడంలో ఐ.టి.సి, హిందూస్థాన్ లీవర్స్, డా. రెడ్డీస్ ఫౌండేషన్ వంటి సంస్థలు భాగస్వామ్యాన్ని అందిస్తున్నాయి. మహబూబ్‌నగర్, చిత్తూరు, నల్గొండ, కర్నూలు జిల్లాలలో డా. రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభించడం ద్వారా ఏడాదికి రూ. 10,800ల నుండి రూ. 24,000లకు ఆదాయం పెరుగుతోంది.

- నల్గొండ జిల్లాలో హిందూస్థాన్ లీవర్స్ భాగస్వామ్యం వల్ల వికలాంగులకు శక్తి డీలర్స్‌గా ఎంపిక, శిక్షణ లభించాయి.
- విజయగనరం జిల్లాలో మహిళా సంఘాలు డిటర్జెంట్ తయారీ, మార్కెటింగ్ ద్వారా తమ ఆదాయాన్ని 65% పెంచుకున్నారు.
- చిత్తూరు జిల్లాలో చేపల చెరువు ద్వారా సంఘాలు తమ ఆదాయాన్ని 70% పెంచుకున్నాయి.
- విజయనగరం జిల్లాలో సంఘాలు రెడీమేడ్ దుస్తుల తయారీ అమ్మకం ద్వారా తమ ఆదాయాన్ని నూటికి నూరుశాతం పెంచుకున్నాయి.



- డ్వాక్రా మహిళలు 450 రకాల ఉత్పత్తులను తయారు చేసుకొని రూ. 1000-2000ల అదనపు నెలసరి ఆదాయాన్ని పొందుతున్నారు.
- అన్ని జిల్లాలల్లోనూ, హైదరాబాద్‌లోనూ డ్వాక్రా బజారుల నిర్వహణ ద్వారా ప్రభుత్వం మార్కెటింగ్ సహాయం అందిస్తోంది. ఇతర రాష్ట్రాలలోనే కాకుండా శ్రీలంక, మలేషియాలలో కూడా డ్వాక్రా ఎగ్జిబిషన్‌లు విజయవంతమయ్యాయి.


## వెలుగులో వికలాంగులు, గిరిజనులు, బలహీన వర్గాలు

- రాష్ట్రంలో మూడు లక్షల మంది వికలాంగుల జీవనోపాధులను, జీవనస్థాయిని పెంచడానికి రూ. 110 కోట్లతో ప్రణాళికలు రూపొందించడమైనది.
- రాష్ట్రంలోని 80 మండలాలలో 5.80 లక్షల గిరిజన కుటుంబాలకు సహకరించడంలో



భాగంగా ఈ సంవత్సరం రూ. 25 కోట్ల వ్యయంతో 25,518 గిరిజన కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది.

- ఈ సంవత్సరం వెనుకబడిన తరగతులకు చెందిన 2.55 లక్షల కుటుంబాల అభివృద్ధికి రూ. 202 కోట్లు ఖర్చు చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటి వరకూ 1.11 లక్షల మంది రూ. 79 కోట్లు ఋణంగా అందించడం జరిగింది.
- రాష్ట్రంలోని 64 వేల చర్మకార కుటుంబాల అభివృద్ధికి ఇప్పటివరకూ 1.1 కోట్ల ఋణం అందించటం జరిగింది.
- పేదల జీవితంలో భూమికి కీలక పాత్ర ఉంది. పేదలకు భూమిని అందించి అభివృద్ధి చేయడానికి పథకాలు అమలవుతున్నాయి.




## మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన ఇతర కార్యక్రమాలు

- ఆహార భద్రత కోసం రాష్ట్రంలో ఇప్పటివరకూ 3.46 లక్షల కుటుంబాలకు రైస్ క్రెడిట్ లైన్ పథకం ద్వారా సహాయం అందించడం జరిగింది.
- దీపం పథకం కింద ఇప్పటివరకూ 16.68 లక్షల డ్వాక్రా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందించగా మరో 7.5 లక్షల మందికి 2004 జనవరిలోగా కనెక్షన్లు అందుతాయి.

## దీపం పథకము

| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|
| 1999 నుండి జనవరి 2004 వరకు | 24.18 లక్షలు |

డ్వాక్రా మహిళలకు గృహిణి పథకం క్రింద 36,452 ఇళ్ళ కేటాయింపు జరిగింది.






## గృహిణి

| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|
| 2003-04 | 36,452 |

- మధ్యాహ్న భోజన పథకం అమలులో 53,156 డ్వాక్రా సంఘాలు పాల్గొంటున్నాయి.
- 3 లక్షల మంది పేద బాలికలకు సౌకర్యం పథకం కింద సైకిళ్లు అందించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటివరకూ 1.8 లక్షల మందికి సైకిళ్లు అందాయి.



- జాతీయ కుటుంబ సహాయ పథకములో భాగంగా ఈ సంవత్సరం 50,000ల కుటుంబాలకు రూ. 27.49 కోట్లు కేటాయించగా ఇప్పటివరకూ 48,751 కుటుంబాలకు సహాయం అందింది.



# వెలుగు - బడ్జెట్ - (రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | అంశం | మొత్తం సంఖ్య |
|---|---|---|
| 1. | సంఘాలను పటిష్ఠం చేయదానికి నిధి | 250 |
| 2. | సామాజిక పెట్టుబడి నిధి (సి.ఐ.ఎఫ్) | 1257 |
| 3. | బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహాయం (బాలికలకు 88 గురుకుల పాఠశాలల స్థాపన) | 443 |
| 4. | ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ, మదింపు, తదితర ప్రత్యేక అధ్యయనాలు | 129 |
| | **మొత్తం** | **2079** |
| | **మండలాలు** | **864** |
| | **లబ్ధిపొందే కుటుంబాలు (లక్షలలో)** | **31.6** |



వెలుగు - బడ్జెట్ (రూ. కోట్లలో)

| అంశం | మొత్తం |
|---|---|
| సంఘాలను పటిష్ఠం చేయడానికి నిధి | 250 |
| సామాజిక పెట్టుబడి నిధి (సి.ఐ.ఎఫ్.) | 1257 |
| బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహాయం (బాలికలకు 88 గురుకుల పాఠశాలల స్థాపన) | 443 |
| ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ, మదింపు, తదితర ప్రత్యేక అధ్యయనాలు | 129 |
| మొత్తం | 2079 |
| మండలాలు | 864 |
| లబ్ధిపొందే కుటుంబాలు (లక్షలలో) | 31.6 |



# ఆశించిన ఫలితాలు

| క్రమ సంఖ్య | అంశం | మొత్తం సంఖ్య |
|---|---|---|
| 1. | ప్రయోజనం పొందే కుటుంబాలు | 31 లక్షలు |
| 2. | స్వావలంబన పొందిన పేదల సంఘాలు | 5 లక్షల సంఘాలు<br>30వేల గ్రామ సంఘాలు<br>864 మండల సమాఖ్యలు |
| 3. | శిక్షణ పొందిన సామాజిక కార్యకర్తలు, బుక్ కీపర్లు, పారా ప్రొఫెషనల్స్ | 1.50 లక్షలు |
| 4. | విముక్తులయ్యే బాలకార్మికులు | 3.50 లక్షలు |
| 5. | 88 గురుకుల పాఠశాలలో బాలికలు | 50 వేలు |
| 6. | సంఘాలకు, గ్రామైక్య సంఘాలకు బ్యాంకు లింకేజి | ఈ సంవత్సరం<br>రూ. 1,000 కోట్లు<br>ఐదేళ్లలో<br>రూ. 9,000 కోట్లు |
| 7. | కమ్యూనిటీ ఉప పథకాలు (సి.ఐ.ఎఫ్) | రూ. 1,265 కోట్లు |
| 8. | ఉమ్మడి మార్కెటింగ్ టర్నోవర్ (ఐదేళ్ల తరువాత) | రూ. 1,100 కోట్లు |

**వెలుగు - బడ్జెట్ (రూ. కోట్లలో)**

| అంశం | మొత్తం |
|---|---|
| ప్రయోజనం పొందే కుటుంబాలు | 31 లక్షలు |
| స్వావలంబన పొందిన పేదల సంఘాలు | 5 లక్షలు సంఘాలు<br>30 వేల గ్రామ సభలు<br>864 మండల సమాఖ్యలు |
| శిక్షణ పొందిన సామాజిక కార్యకర్తలు, బుక్ కీపర్లు, పారా ప్రొఫెషనల్స్ | 1.50 లక్షలు |
| విముక్తులయ్యే బాల కార్మికులు | 3.50 లక్షలు |
| 88 గురుకుల పాఠశాలలో బాలికలు | 50 వేలు |

**వెలుగు - బడ్జెట్ (రూ. కోట్లలో)**

| అంశం | మొత్తం |
|---|---|
| సంఘాలకు బ్యాంకు లింకేజి | ఈ సంవత్సరం<br>రూ. 1,000 కోట్లు<br>ఐదేళ్లలో రూ.9,000 కోట్లు |
| కమ్యూనిటీ ఉప పథకాలు (సి.ఐ.ఎఫ్.) | రూ. 1,265 కోట్లు |
| ఉమ్మడి మార్కెటింగ్ టర్నోవర్ (ఐదేళ్ల తరువాత) | రూ. 1,100 కోట్లు |



## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

- ఎ.పి.యు.ఎస్.పి. లేక పట్టణ వెలుగు ప్రాజెక్టు రూ. 754 కోట్ల అంచనా మొత్తంతో రాష్ట్రంలోని 32 పట్టణాలలో అమలులో ఉన్నది.
- పట్టణ వెలుగు ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం మౌలిక సదుపాయాల కల్పన (రూ. 525 కోట్లు) సంస్కరణల ద్వారా నిరంతర అభివృద్ధి (రూ. 120 కోట్లు), సామాజిక సంస్థలను, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం (రూ. 120 కోట్లు).
- ఇప్పటి వరకు రూ. 371 కోట్ల రూపాయల ప్రతిపాదనలను పురపాలక సంఘాలకు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు అయిన ఖర్చు రూ. 130.51 కోట్లు. 7.08 లక్షల మంది జనాభా లబ్ధి పొందారు.
- మౌలిక సదుపాయాలలో రోడ్లు, డ్రెయిన్లు, మంచినీటి సదుపాయము, వీధి దీపాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటివి వున్నాయి.

### పట్టణ వెలుగు పథకం కింద చేపట్టిన పనుల వివరములు :

- రోడ్లు, డ్రెయిన్లు - రూ. 170 కోట్ల వ్యయంతో 1827 కి.మీ. మంచినీటి సదుపాయం - రూ. 42 కోట్ల వ్యయంతో 424 కి.మీ. మంచినీటి పైపుల నిర్మాణం జరిగింది.
- ఇతర పనులు - రూ. 10 కోట్ల వ్యయంతో వీధి వీపాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్.
- ఎ.పి.యు.ఎస్.పి. పథకములోని పట్టణముల మాదిరిగా మరికొన్ని ఇతర పట్టణములకు లబ్ధి చేకూర్చుటకు ఈ దిగువ చూపబడిన 11 పట్టణములను చేర్చుట జరిగినది.

1. ఆదిలాబాద్, 2. ఆల్వాల్, 3. ధర్మవరం, 4. నల్గొండ, 5. రాజేంద్రనగర్, 6. శ్రీకాకుళం, 7. శేరిలింగంపల్లి, 8. తాడేపల్లి గూడెం, 9. ఎమ్మిగనూరు, 10. కాప్రా, 11. ఉప్పల్ కలాన్

సామాజిక సంస్థలను పటిష్ఠ పరచడంలో ఆరోగ్యం, విద్య, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం వంటివి ప్రధానాంశాలు.

- కనుక సమాజ అభివృద్ధి కొరకు 480 కమ్యూనిటీ ఆర్గనైజర్లను పట్టణాలలో నియమించుట జరిగింది. అదేవిధంగా 32 మంది పొదుపు సంఘాలకు చేయూత నిచ్చి అధికార్లను, 32 మంది బ్యాంకు రుణ సహాయం నిమిత్తం అధికార్లను ప్రత్యేకించి నియమించడానికి అన్ని ఏర్పాట్లు చేయడమైనది.

- కొత్త పొదుపు సంఘాల ఏర్పాటు, పొదుపు సంఘాల వ్యాప్తి, అభివృద్ధి కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఎక్కువ సంఖ్యలో పేదలను పొదుపు సంఘాల పరిధిలోకి తీసుకొనిరావడం జరుగుతున్నది.

- కొత్త పొదుపు సంఘాల ఏర్పాటు, ప్రస్తుత పొదుపు సంఘాల సమర్థవంతమైన నిర్వహణ కొరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుట జరుగుచున్నది.

- స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజన కార్యక్రమం కింద పట్టణ పేద మహిళల సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వ నిధులను కేటాయించుట జరుగుచున్నది.

- మూడంచెల కమ్యూనిటీ వ్యవస్థ కింద ప్రస్తుతం రాష్ట్ర మంతటా 143 కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీలు, 4,415 నెయిబర్ హుడ్ కమిటీలు, 41,477 నెయిబర్ హుడ్ గ్రూపులను ఏర్పాటు చేయటం జరిగినది.

- ప్రస్తుతం రాష్ట్ర మంతటా పట్టణాలలో 13,50,998 మహిళలతో 66,020 స్వయం సహాయక పొదుపు సంఘాలను ఏర్పరచి వాటి ద్వారా రూ. 72.69 కోట్ల రూపాయాలను పొదుపు చేయుట జరిగినది.

- పట్టణాలలో పారిశుద్ధ్య నిర్వహణకు డ్వాక్రా సంఘాలను వినియోగించుట జరుగుచున్నది.



75 పురపాలక సంఘాలలో 165 డ్వాక్రా గ్రూపులకు 165 ట్రాక్టర్లు, రూ. 4.12 కోట్లతో పారిశుద్ధ్య పనులను అప్పగించడమైనది.

- 20 డంపర్ ప్లేయర్స్, 4 ఫాగింగ్ పరికరాలను కూడా డ్వాక్రా గ్రూపులకు అప్పగించడమైనది.

- గడచిన 6 సంవత్సరాలలో (1997-2003), రూ. 173.61 కోట్ల ఆస్తులను స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడమైనది. ఈ ఒక్క సంవత్సరంలోనే రూ. 250 కోట్ల రూపాయల ఆస్తులను ఇవ్వడానికి కృషిచేయడమైనది. ఇప్పటివరకూ రూ. 102 కోట్ల ఆస్తులను లబ్ధిదారులకు ఇవ్వడమైనది. ఇటువంటి బృహత్తర కార్యక్రమము మొట్టమొదటిసారిగా చేపట్టబడుచున్నది.

- ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు కార్యక్రమం కింద మురికివాడలలో చేపట్టబడుతున్న మౌలిక సదుపాయముల ప్రణాళిక, నిర్వహణ, పర్యవేక్షణలో డ్వాక్రా గ్రూపులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

## డ్వాక్రా సంఘాలను పటిష్టం చేయడానికి ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు :

1. డ్వాక్రా సంఘాలు జరిపే అమ్మకాలపై అమ్మకపు పన్ను రాయితీని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకూ పెంచారు.

2. బ్యాంకు ఋణాలపై వడ్డీని 8 శాతానికి తగ్గించడానికి కృషి

3. రైస్ క్రెడిట్ లైన్ పథకం కింద కేటాయింపుల పెంపు

4. బ్యాంకు ఋణాలను పూర్తిగా చెల్లించిన గ్రూపులకు బ్యాంకు వడ్డీలో 50% ని ప్రభుత్వం అందిస్తుంది.

5. రైల్వే స్టేషన్లలో, ఆర్.టి.సి., బస్ కాంప్లెక్స్‌లలో డ్వాక్రా గ్రూపులకు స్టాల్స్ కేటాయింపు.

6. రేషన్ షాపుల కేటాయింపులో డ్వాక్రా గ్రూపులకు ప్రాధాన్యం




7. డ్వాక్రా గ్రూపుల గ్రామ, మండల సమాఖ్యలకు వారు నడిపే బ్యాంకులు సూపర్ మార్కెట్లకు సెల్‌ఫోన్ సౌకర్యం.

8. ప్రపంచ బ్యాంకు కొత్త ప్రాజెక్టు ఎ.పి.యు.ఆర్.ఎమ్.ఎస్. (ఆంధ్రప్రదేశ్ పట్టణ సంస్కరణలు, మున్సిపల్ సేవల ప్రాజెక్టు) అమలుకు అన్ని కార్యక్రమాలు చేపట్టడమయింది. దీని అంచనా వ్యయం రూ. 1200 కోట్లు ఈ ప్రాజెక్టు రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలు, కార్పోరేషన్లలో అమలవుతున్నది.

9. ఉపాధి (అర్బన్ (ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ హౌస్‌హోల్డ్ ఇన్‌కమ్) అనే జీవనోపాధి కార్యక్రమాన్ని మొదలు పెట్టడానికి ప్రతిపాదించడమైంది. ఈ కార్యక్రమంలో 1 లక్ష కుటుంబాలకు 12 నెలల కాలంలో స్వయం ఉపాధి ద్వారా లబ్ధి చేకూర్చడానికి రూ. 155 కోట్లు ఖర్చు చేస్తారు. తద్వారా ప్రతి కుటుంబానికి నెలకు రూ. 3,000ల స్థిర ఆదాయం లభించడానికి కృషి చేస్తారు.










| సంవత్సరము | సబ్సిడీ | ప్రాజెక్టుల విలువ |
|---|---|---|
| | రూ.కోట్లు | రూ.కోట్లు |
| 1997-2003 | 33.48 | 173.61 |
| 2003-2004 | 53.13 | 250.00 |



## సామాజిక సంస్థలు - చేపట్టిన పనులు

- స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజన మరియు జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం క్రింద సామాజిక సంస్థలు చేపట్టిన పనులు

| | సంఖ్య | విలువ (రూ.కోట్లు) |
|---|---|---|
| రోడ్లు | 7203 | 92.15 |
| మురికికాల్వలు | 5665 | 56.79 |
| ఇతర పనులు | 19567 | 35.02 |
| మొత్తం | 32435 | 183.96 |

## పొదుపు పనితీరు విశ్లేషణ

| | | |
|---|---|---|
| ఎ. 75% కన్నా ఎక్కువ మార్కులు | 21020 | 37.01 |
| బి. 50-75% మధ్య మార్కులు | 23652 | 41.64 |
| సి. 25-50% మధ్య మార్కులు | 8360 | 14.72 |
| డి. 25% కన్నా తక్కువ మార్కులు | 3766 | 6.63 |
| మొత్తం | 56798 | 100.00 |

## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

- 32 పట్టణాల్లో అమలు
- 7 సంవత్సరాల్లో అమలు
- ప్రాజెక్టు అంచనా — రూ. 745.00 కోట్లు
- ఇప్పటి వరకు మంజూరు — రూ. 371.15 కోట్లు
- ఖర్చు — రూ. 130.51 కోట్లు
- లబ్ధిపొందిన జనాభా — 7.08 లక్షలు



## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

| మౌలిక సదుపాయాలు | | రూ. కోట్లు |
|---|---|---|
| రోడ్లు మరియు కాలువలు | 1827 కి.మీ | 170 |
| నీటి సరఫరా | 424 కి.మీ | 42 |
| ఇతరములు | వీధి దీపములు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజిమెంటు | 10 |
| మొత్తం | | 222 |

## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

11 పట్టణాలు కొత్తగా ప్రాజెక్టు పరిధిలోకి వచ్చాయి

- ఆదిలాబాద్
- నల్గొండ
- శ్రీకాకుళం
- కాప్రా
- అల్వాల్
- రాజేంద్రనగర్
- తాడేపల్లిగూడెం
- ఉప్పల్ కలాన్
- ధర్మవరం
- శేరిలింగంపల్లి
- ఎమ్మిగనూరు

## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

సామాజిక సాధికారత

- 180 మంది కమ్యూనిటి ఆర్గనైజర్లు
- 32 మంది జీవనోపాధి పెరుగుదల అధికారులు
- 32 బ్యాంకు ఋణ సహాయ అధికారులు
- కమ్యూనిటీ సిబ్బందికి శిక్షణ

స్వయం సహాయ సంఘాల పటిష్టత

భాగస్వామ్య సూక్ష్మ ప్రణాళిక

## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

### స్వయం సహాయక సంఘాలను పటిష్టపరుచుటకు ప్రత్యేక కార్యక్రమం

| | |
|---|---|
| అనుల్లైన మురికివాడలు | 878 |
| మొత్తం కుటుంబాలు | 275446 |
| ప్రస్తుతం ఉన్న సంఘాలు | 8197 |
| సి.ఆర్.ఐ. రేటింగు జరిగినవి | 5463 |
| నెలకొల్పిన కొత్త సంఘాలు | 2504 |
| గ్రేడింగు పెరుగుదలకు సంఘాల శిక్షణ | |

## సామాజిక సంస్థలు

| | |
|---|---|
| ఇరుగు పొరుగు గ్రూపులు | - 41,477 |
| ఇరుగు పొరుగు సంఘాలు | - 4,415 |
| సామాజిక అభివృద్ధి సంస్థలు | - 143 |

## 250 కోట్ల రుణ సదుపాయ పథకము

- సామాజిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు మొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వము మరియు బ్యాంకులు సంయుక్తముగా చేపట్టిన పథకము
- గత 6 సంవత్సరములలో 3,47,090 మంది పేద మహిళలకు సహాయము
- 2003-04 ఆర్థిక సంవత్సరంలో 3,09,713 మంది పేద మహిళలకు ఉపాధి కల్పించబడును
- గ్రూపులకు రుణము ఇవ్వడానికి ప్రాముఖ్యత మరియు గ్రూపుల పొదుపు మరియు బ్యాంకు రుణ అనుసంధానము



## 250 కోట్ల రుణ సదుపాయ పథకము

### రుణ సదుపాయ పథకము యొక్క వివరములు

| | రూ.కోట్లు |
|---|---|
| ప్రభుత్వం సబ్సిడీ | 53.13 |
| లబ్ధిదారుల వాటా | 28.16 |
| బ్యాంకు రుణము | 168.71 |
| మొత్తం | 250.00 |

## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

### ఉపాధి పట్టణ పేదల జీవితాల్లో వెలుగు Upadhi


Urban Programme for Advancement of Household Income


- జీవనోపాధి పెరుగుదలకు రూ. 155 కోట్లతో పథకం మంజూరు
- 1 లక్ష పేద కుటుంబాలకు ఒక్క సంవత్సర కాలంలో సహాయం
- ప్రతి నెలా కుటుంబానికి రూ.3000ల స్థిర ఆదాయం


## ఎ.పి.యు.ఎస్.పి. - పట్టణ వెలుగు

### ప్రపంచ బ్యాంకు సహాయంతో కొత్త ప్రాజెక్టు - ఎపియుఆర్ఎంఎస్ (ఆంధ్రప్రదేశ్ పట్టణ సంస్కరణలు మరియు మున్సిపల్ సేవల ప్రాజెక్టు)

- అంచనా బడ్జెటు రూ. 1200 కోట్లు
- అన్ని పురపాలక సంఘాలు, కార్పోరేషన్లు
- పట్టణ వ్యాప్త మౌలిక సదుపాయాల కల్పన మరియు పేద ప్రజల సాధికారత
- ప్రణాళిక ప్రారంభం






## ముగింపు

మహిళా సాధికారతను సాధించడానికి ఈ వ్యూహం పటిష్ఠంగా అమలు జరిగిందని చెప్పడానికి డ్వాక్రా మహిళలే సాక్ష్యం. డ్వాక్రా మహిళలు అభివృద్ధిలో గొప్ప సాధనాలుగా రూపొందారు.

తమ స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోగలరని వారు నిరూపించుకున్నారు. సంఘాలుగా రూపొందడంతో వారు మౌనాన్ని విడిచి తమ సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారు.

ప్రభుత్వ శాఖలు మహిళా సంఘాలతో కలిసి పనిచేయటం వల్ల మరిన్ని ప్రయోజనాలు కలిగాయి. మహిళలు కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు మాత్రమే కాక అభివృద్ధిలో చురుకైన భాగస్వాములని నిరూపించుకున్నారు.

'మహిళలకు అభివృద్ధి అవసరం' అనే అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళలు సమూలంగా మార్చివేశారు. 'అభివృద్ధిని సాధించడానికి మహిళలు అవసరం' అని వారు నిరూపించారు.

మహిళలు సాధికారతను సాధించుకుంటున్నందుకు అందరూ గర్వపడాలి. దేశంలోనే కాక విదేశాల వారు కూడా మన మహిళలను ప్రశంసిస్తున్నారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ మహిళా సంఘాలను సందర్శించినప్పుడు 'ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక ఉద్యమం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా మహిళలకు విద్యావకాశాన్ని శిక్షణలను అందుబాటులోకి తెచ్చింది. ఈ మహిళలు మంచి జీవితాన్ని గడపడానికి అవసరమైన అన్ని అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది.' అని ప్రశంసించారు.

'మహిళా సంఘాల సందర్శనతో నేను, నా భార్య ఎంతో ఆనందించాము. వారి కళ్ళలో ఉద్వేగాన్ని, ఆశను చూసి చాలా సంతోషించాము. వారి శక్తి సామర్థ్యాలను పూర్తిగా వెలికితీయడానికి సాధనాలను సమకూర్చడం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ మీరు సేవ చేస్తున్నారు. భారతదేశానికే కాక ప్రపంచానికే ఒక ఆదర్శాన్ని అందిస్తున్నారు,' అని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి కోఫి అన్నన్ ప్రశంసించారు.

'ఇది ఒక అద్భుతమైన అనుభవం. ఈ మహిళలు ప్రపంచాన్నే నిర్దేశిస్తున్నారు. – గుడ్‌లక్' అని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జేమ్స్ డి. వుల్ఫేన్‌సన్ అన్నారు.